# ఆశ

మా ఇంటి పనిమనిషి అందగత్తె । వరల్డ్ బ్యూటీని తలపిస్తుంది. మేలిమిబంగారు శరీరఛాయ....... తీర్చి దిద్దిన కనుబొమలు ముద్దొచ్చేముద్దొచ్చేముక్కు ! డాబర్ ఉసిరిక హేరాయిల్‌ను తలపించేవత్తైన నల్లని కేశాలు..... ఫస్ట్ సైటలోనే ముద్దాడాలని టెమ్ట్‌చేసే అధరాలు.... ఓవ్! తొలిసారి చూడగానే మతి పారేసుకున్నాను. నడివయసులో మనిషి దిబ్బరొట్టె లావుంది

ఇంతటి అపురూప సేందర్యవతి ఇళ్లల్లో పాచిపని చేసి బ్రతకటమేమిటని....... నాన్సెన్స్! ఆదేవుడిని బొత్తిగ ఆలోచన్లేదు.ఏమనిషికి ఎలాంటి స్టేటస్ ఆఫ్ లివింగ్ ఇవ్వాలో తెలియనే తెలసి ఏడవదు. గాడ్ దిపూర్ నాలెడ్జి అన్పించింది.

బహుశ..... ఈమె తెల్లదొరల సంతతి అయివుండాలి! లేకుంటే అంతటి బ్యూటిపుల్ లేడి పేద కుటుంబంలో పుట్టటమేమిటి? పాచిపన్లు చేన్తు పొట్ట పోసుకోవటమేమిటి? ఏమిటి వైపరిత్యం? ఏనావంటివాడికో భార్య అయివుండాల్సింది. శరీర కందిపోకుండా ఆమె పాదాల క్రింద నా అర చేతులు మంచి జీవితాంతం నడిపించేవాడిని! కాళ్లు నేలపై ఆన్చనీకుండా నెత్తిన పెట్టుకునేవాడిని.

మల్లె......జాజి...... రోజాపూలు ఆమెముందు బలాదూర్! శరీర మంతా మంచి గంధంపులు ముకున్నట్టు.....సువాసన సిటీ అంతావ్యాపించినట్టిన్పిస్తుంది. మనిషిని మత్తెక్కిస్తుంది.

ఈమె సాధారణ స్త్రీ కానేకాదు! ఇంద్రసభలో నర్తించే రంభ.... ఉర్వశి....మేనకల్లో ఒకరైవుండాలి! లేదూ వారి సంతతి మనిషై వుండి వుంటుంది.

ఓరి దేవుడా! ఆడదానికి ఇంతటి అందమిచ్చిన నువ్వు మొగాళ్లిని గోచిపాత రాయుళ్లుగా ఎందుకు సృష్ఠించావ్ అనేసి అనపై ఆగ్రహించాను!

నాపెళ్లానికి చాదస్తం చాలా వుంది! ఇల్లేకాదు..... ఇంటిపనిమనిషిసైతం శుభ్రంగ వుండాలిని కోరుకుంటుంది! పన్లోకి వచ్చేటప్పుడు... ఎంచక్కా స్నానం చేసి వుతికిన చీరకట్టు కుని రాకపోతే చికాకు పడిపోతుంది.

ఇంతటి అందగత్తె అయిన పనిమనిషికి ఆఫ్ట్రాల్ ఒక్కటి ఏమిటి.....నోరు తెరిచి

ఆడగాలేగాని డజను బెనారస్ పట్టు చీరెలు...అరడజను ధర్మవరం జరీ అంచు చీరలు కొనివ్వనూ? (ఆఫ్‌కోర్స్ పెళ్లానికి తెలీకుండానే)!

చీమిడి ముక్కు.....చింపిరిజుట్టు.....చిరుగుల చీరతో కన్పిస్తే చీపురుతిరగేస్తానంటుంది శ్రీమతి! అందుకే పని మనిషులెవరు మాఇంట్లో ఎక్కువ రోజులు పనిచేయలేరు. వారం తిరక్కుండానే పారిపోతారు.

పని మనిషి కెందుకు అంత పరిశుభ్రత.... అంటే నాపై వంటి కాలి మీద గల యమని వేస్తుంది. అవాకులు చూకులు పేల్తుంది. గంటికాల్చి వాత పెట్టు నట్టు మాట్లాడుతుంది. నన్ను నోరెత్తనీకుండా కట్టడి చేస్తుంది అప్పుడు నాచావు కొస్తుంది. పనివాళ్ల విషయంలో నేనెందుకు జ్యోకం చేసు కున్నాన్నా దేవుడాని తల గొడకేసి బాదుకోవాలన్పిస్తుంది.

నాభార్య నేను కోరుకున్నంతటి అందగత్తె కాకున్నా....ఏదో ఓమాదిరిగ వుంటుంది. ఫర్వా లేదనుకుని తాళి కట్టాను కాకపోతే శ్రీమతి నోరు చాటంత! బడబడ వాగేస్తుంటుంది. మనసు మాత్రం నవనీతం.

ఒకసారి జోక్ చేద్దామని 'నీకంటే కొత్తగా వచ్చిన పనిమనిషే బాగుంది' అనేశాను తర్వాత నాలుక్కర్చుకున్నాను.

థర్డ్ వరల్డ్ వార్ మొదలైంది. కాస్తంత నోటిని అదుపులో పెట్టు కొండి అని చురకేసింది. గుడ్లెర్ర చేసింది.

పని మనిషి పేరేమిటో..... అదైనా కనుక్కున్నానా- విన్పడీ విన్నడనట్టు గొణిగాను.

'మీకు నాపేరే గుర్తుండేడవదు! అలాంటి మీకు ఇతర మనుషులను పేర్లెందుకూ అంటు! దవడ పగలగొట్టి నట్టయింది!

పరాయి ఆడదాన్ని..... అందునా అందమైన స్త్రీ కంటపడితే ఏమగాడు మాత్రంవూరు కుంటాడ! ఆశపడడూ? బ్యూటిఫుల్ లేడీని చూస్తే చాలు నోరు....చెయ్యి....కళ్లు.... వూరు కోవుకదా?.... నాపరిస్థితి అంతే అన్పించింది.

ఓ నెల్లాళ్లు గడిచాక శ్రీమతి దరిదాపుల్లో లేదని గ్రహించి..... దేవుడి గదిలో పూజ చేసుందనే విషయం కన్ఫరమ్ చేసేసుకుని...

దొడ్లో కెళ్లి పనిమనిషి కేసి ఆబగచూస్తూ.... జొల్లు కార్చుకుంటా....పళ్లికి విస్తూ....కన్ను గీటాను.పెను దుఖంతో చెమర్చినయ్. నా స్వరం ఔ! నేన్చేసిన

వెధవపనికి తిరగబడుతుందేమోని భయపడ్డాను.కానీ.....దాని లేలేతపెదాలపై అరనవ్వు విరబూయంచుచేక నావళ్లు పులకరించింది.

అమ్మగారు ఇంట్లో వేరాసారూ...... నాకు మాత్రమే విన్పడేలాక్వశ్చన్ చేసింది.

అది పూజగదిలో ఏడ్చిందిలే! పూజగదిలోకెడితే గంటకుగాని బైటికి రాదు. నీకేంభయంలేదు....అవునూ...నీమొగుడేం చేస్తుంటాడు?( ఏ రౌడి వెధవో అయివుంటే నన్నెక్కడ చితక్కొట్టేస్తాడోనే ఫస్ట్ క్వశ్చన్ వేశాను.)

'ఆడికి తాలింభానావుంది'.

దవాఖానా ఎరుగుదను! పాయిఖానా తెల్సు! మరీ తాలింఖనా ఏమిటీ? ఈ పేరెప్పుడూని విన్లేదే అనుకుని విస్తుపోయాను.

'అర్సరే...... నీవెుగుడేంచేసన్తాంటాడు..... అటో నడుపుతాడాని కూలీపనికెళతడాని...నొక్కి నొక్కి అడిగాను.

'అదాసారు!.....కుస్తీ నేర్పుతుంటాడు. ఆడు పహిల్వా!

వాడికి బోలెడన్ని కప్పులు.......మెడల్సు వచ్చినాయ్ పోటీల్లో గెల్చి నందుకు.....

పోయిపోయి సుకుమారిని........ అందగత్తెలి...... అలాంటి మొరటోడిని ఎందుకు పెళ్లి చేసుకున్నావే.....' నేను అడగటంలో బాధ ధ్వనించింది.

ఆడు నామామండే సారు..... మాపెళ్లి చిన్నతనంలో జరిగింది. నా మొగుడు సూటు బూటు వేసుకుంటాడు.....పెద్దోళ్లలో ఆడు దిగిన పోటోలు మాయింట్లో శానా వున్నాయి...గర్వంగ చెప్పంటచూచి నా క్కొంచెం బాధ న్పించింది.

కాకి ముక్కుకు దొండ పండులా..... ఇంతటి రూప లావణ్య....... అపురూప సౌందర్యవతికి.... కుస్తీలు పట్టె మొరటోడు మొగుడేమిటి చెప్పాలి మనసుకష్ఠ పెట్టుకున్నాను.

'అద్సరే....... నువ్వు సినీమాలు చూస్తుంటావా?-'

'ఈరోజుల్లో సినిమాలకెల్లిని మనుషులుంటారంటాండే!

'అవున్లే అదీనిజమే! అందుకే 'బేనార్స్' సినిమాలు కూడా సెంచరీలు కొడుతున్నాయ్. అవును...ఇంతకు నీ పేరేంటి?-

'నా పేరాండీ...... అశాలత!' సిగ్గు పడుతూ చెప్పింది.

పేరు బ్రహ్మాండంగ వుంది! మనిషి అందచందాలకు పేరు ఏమాత్రం తీసికట్టుగా

లేదనిపించింది. ఆమెకు ఎలాగైనా దగ్గరవాలనే ఆశ నాలో రెట్టింపైంది.

'నీ అభిమాన హీరో ఎవరే ఆశా?-

'తెలుగు సినీమా హీరోనా ఇంగ్లీషు సినీమాలో హీరో నా సార్ ?.... ఎదురు ప్రశ్న వేసింది.

ఓసి దీని దుంపతెగ పోను....... ఇంగ్లీసు పిక్చర్లు కూడా చుస్తుందేమిటి ఖర్మ అనుకుంటూండగానే....

'నేను మా మామను ఇద్దరం కల్సివారానికో ఇంగ్లీషు సినిమాకు తప్ప కుండా వెళ్లాల్సిందే....

అమ్మో! దీనిది పెద్దలెవరేనన్న మాట! ఈ హైక్లాస్ సరుకు.....నాకు అందు బాటులో వుంటుందో వుండదోనే డౌటు మొదలైంది నాలో...... నాకన్నా....... పనిమనిషేనయం! ఎప్పుడో నేను కాలేజిలో చదివే రోజుల్లో 'సేన్ కేనరీ' పిక్చర్స్ కెళ్లే వాడిని 'నీ సంపాదనంతా సినిమాలకే. ఖర్చయితే ఇక తింటానికికేం మిగుల్తుందే?

నా ప్రశ్నకు ఆశ బదులిచ్చేలో పే' ఏమిండీ..... మీరు దొడ్లోఏం చేస్తున్నట్టు?- ఇంట్లో కొచ్చి అగ్గి పెట్టె ఇలా ఇవ్వండి.....దీపారాధన చెయ్యాలి.....' పూజ గదిలోనించే భార్యామణి గావుకేకలు. ఓసి దీనమ్మ కడుపు కాలిపోను....... నేను దొడ్లోవున్నట్టు ఇదెలాపసికట్టినట్టు? ఆడాళ్లకి వళ్లంతాకళ్లే! మొగుడు ఎక్కడున్నది......ఏం చేస్తున్నదీ....... ఇట్టే పసికట్టేస్తారు. వీళ్లవి ఎక్సరేకళ్లుక! పోలీసుకుక్కలాగ వాపసు పట్టేస్తారు...... నాలో నేను గుణుక్కుంటూ ఇంట్లో కి నడిచి హాల్లో వున్న గూట్లో అగ్గి పెట్టి పూజగదిలోకి విసిరాను.

'అదర్సే!- బాత్‌రూమ్‌లో గీజర్ ఆన్ చేసేవుంది వెళ్లి స్నానం చేసేడవండి!..... ఇంత మింగి ఆఫీసు కెళ్లాలిగా?... .పని మనిషిలో పోచికోలు కబుర్లు చెప్తు కూర్చుంటేే నాకు వళ్లుమండుతుంది......' నావైపు తలతిప్పి సీరియస్‌గా జోలుక్కిచ్చి కళ్లెర్ర చేసింది.

పూజ గదిలోవున్నా మనసు ఆలోచన మొగుడు మీదనే నాయె? చిత్తంశివునిమీద భక్తి చెప్పులమీద ఆనే సామెతలా వుంది దీని ధోరణి.

భర్త పరాయి ఆడదాన్తో పరిచయం ఏర్పరుచుకుంటే ఎక్కడ దారి తప్పి తప్పుడుపని చేస్తాడోని మనసులో భయం ఎల్లవేళలా వెంటాడు యుంటుంది. తాళికట్టించుకున్న భార్యకు! రెండో ఆడదాన్తో మాట్లాడి తే చాలు ఆదేం ఖర్మో పెళ్లాం

ఫైరౌతుంది. కారం పూసినట్టు వళ్లు మండుతుంది. పళ్లు నూరుతుంది. తిట్లోతో అష్టోత్రమో శతానామావళో చేస్తుంది. చిందువేస్తుంది. వరి అనుమానపు గ్రహాలు అడ వాళ్లు! వీళ్ల జాతే (ఆడజాతి) ఇంత!....... తిట్టుకుంటూ బాత్ రూమ్‌లో కెళ్లాను.

స్నానం చేస్తున్నానన్నమాటేగానీ......ద్యాసంతా ఆశ మీదే.......ఆమె పర్సనాలిటీ గురించే ఆలోచన! ఇప్పుడు అదొచ్చి సబ్బుపట్టించి నావీపుతోముతుంటే... సామిరంగా.... ఎంత హాయిగా వుంటుందో?! పేరుకే పెళ్లామన్నమాటేగానీ.... పెళ్లి అయ్యాక ఏవక్కరోజు బాత్‌రూమ్‌లోకి రాలేదు.....నావీపు సుతారంగారుద్దమాలేదు. రాత్రిళ్లు కాళ్లు పట్టునూలేదు.

అదేమంటే......పగలంతా ఇంటిపనితో అలిసిపోతుంటే........ఇంకా భర్త సేవలకు శక్తి ఎక్కడేడస్తుంది.......అంటుంది పైగా ఇంట్లో పీక్కు....... లాక్కుపోయే ఆమెగాని కాళ్లెవత్తేవారెవరు? అనేసి ఎదురు ప్రశ్నకటి!

భర్తకు సేవ చేయని ఆడగాన్ని అర్థాంగి అనటం శుద్ధవేస్ట్! అలాంటి పెళ్లాన్ని 'పూర్ణాంగి' అనిపిలవాలన్పిస్తుంది. భార్య మీద సర్వాధికారాలు భర్తవైనపుడు.....ఇక అర్థాంగి అనటంలో అర్థంలేదు.

పెళ్లాంసోది ఇప్పుడు దేనికి? ఈతలనొప్పి ఒకరోజుతో పోయేదా ఏంటి?- ఆశ ఆలోచన్లతో తేలియాడే మధుర ఘడియల్లో పెళ్లాం పూసు అనవసరం! నాపెళ్లాం మెళ్లో తాళికట్టు కముందుగనుక ఈ 'ఆశ' కళ్లబడి వున్నట్లయితే కాళ్లా వేళ్లా పడైనా సరే దాని మేడల్లో మూడు మూళ్లేం ఖర్మ పదహారు ముళ్లువేసి వుందును.....ఏం చేస్తాను? నాకొ అదృష్ఠం.....ప్రాప్తం లేకపోయె?... పెళ్లైన పదేళ్లకు కళ్లబడిందాయె?

ఏది ఎమైనా....... ఒక్కరోజు.....కనీసం ఒక్క సారైన తామర తూడుల్లాంటి ఆశ చేతుల్తో వీపు రుద్దించుకొని జీవితంవ్యర్థం అన్పించింది.

లోగడ చేసిన పనివాళ్లంతా పళ్లూడి నడుము వంగిపోయిన సీనియర్ సిటజన్సే! ఇన్నాళ్లకు నామీద దయ కల్గిందేమో నా శ్రీమతికి ఓపడుచుదాన్ని..... అందునా అందమైన ఆడమనిషిని పన్లో పెట్టి నన్ను అదృష్ఠవంతుడుని చేసింది!

ఏమిటీ పిచ్చి ఆలోచన తన కోసం.......తన సుఖాన్ని ఆశించి ఆశని పనిలో పెట్టినందంటే నమ్మ శక్యంకాని విషయం! పెళ్లా మైన ఏ ఆడది మొగుడి పరాయి స్త్రీవైపు కన్నెత్తైనా చూడనీయదు. మొగుడు ఆమె కొక్క దాని కే సొంత మనే ఫీలింగ్!

తాళి మెల్లో పడినక్షణం నుండి భర్త తనస్వంతవస్తుదిగా భావిస్తుంది. మరో ఆడదానివైపు చూడరాదు.........నవ్వరాదు...... ఎకసెక్కాలాడదు. ఎలాంటి వెధవ్వేషాలా వేయ రాదని శాపిస్తుంది. లక్ష్మణ రేఖ గీస్తుంది!....... హు సియ్యె ఏం పెళ్లాలో? ఏంలోకమో?..........

మొగుడనేవాడు పెళ్లాంలా ఆలో చించే సంకుచిత స్వభావుడు కాదు. సర్వేజనా సుఖనో భవంతు అనుకుంటూ మెలుగుతాడు. అందరితో నవ్వుతూ......తుళ్లుతూ సరదాగ వుంటాడు. అవకాశాన్ని బట్టిలో బిరుచుకుని బుర్చులో వేసుకునేస్వభాలిక.

ఎంత సేపు వుంటారండే బాత్‌రూమ్‌లో? త్వరగా తెములుచ్చుకు బైటికిరండి! ఆడవాళ్ల ను మించిపోతున్నారు. ఎన్ని సబ్బులు అరగదీస్తారు!....ఎన్ని షాంపుబాటిల్స్ ఖాళీచేస్తారు ? ఎలుక తోలు తెచ్చి ఏడాది వుతికినా నలుపు నలుపేగాని తెలుపు కాదు.....అన్నట్టుంది. ఎంత సేపు స్నానం చేసినా వీవంటి నలుపు తెలుపయ్యేనా! - తోమండి చాలు.....బైటికొచ్చేయండి మహాశయా......మాటల తూటాల్లా పేల్లసింది పెళ్లాం.

టవలతో సగం వళ్లు తుడుచున్ననేను భళ్లున బాత్ రూమ్‌లోంచి బైటపడ్డాను.

మేడమీద గదిలో కిటకీదగ్గరగా నిలబడి దొడ్లో భావి దగ్గర బట్టలకు సబ్బు పెడుతున్న ఆశవైపు నా కళ్లు జూమ్ చేసినయ్.

నా దృష్టి మసల్‌చారిందా? ఎందుకని క్లియర్‌గ ఆశను చూడలేకపోతున్నాను. ఆమె సొంపుసొంపులను అణువ ణువును ఎందుకని వీక్షించలేకపోతున్నాను. చత్వారంగాని రాలేదు కదా? కళ్ల డాక్టర్ వద్దకెళ్లి టెస్ట్ చేయించుకోవలసివస్తుందా ఏమిటి? ముసలివాడిని అవుతున్నానా? వయసు పెరుగుతుంటే....మరోవైపు ఈ ఆడగాలి దేనికి చెస్తా అనే వైరాగ్యపు ఆలోచన నన్ను కుదిపేస్తోంది.

నోడౌట్! నాకు దృష్టిలోపంలేదు. రేపు ఆఫీసు నుండి వచ్చేటప్పుడు నుంచి బైనాక్యులర్స్ కొను కొచ్చు కోవాలి అప్పుడు గాని దూరం నుండి అయినా ఆశను క్లోజప్‌లో చూడలే కదా అన్పించింది.

దాని మొగుడు పహిల్వాన్‌లు! నేను వాడిపెళ్లానికి లైనేస్తున్నానని తెల్సిందో నన్ను తన బలమైన చేతులో నలిపి పిప్పి చేయటం ఖాయం.... నన్ను బతకనీయడు! పొట్టన పెట్టు కోకమానడు. మరోవైపు ఆశ మొగుడి తల్చుకుంటేనే వెన్నులో వణుకు ఆరంభమైంది

అసలు తనను లవ్ చేస్తున్నదో లేదోనే డౌట్ మరోవైపు! ఇష్టం లేకపోతే..... పెదాలపై అరనవ్వులు ఫుల్ నవ్వులు దేనికట..... తనతో ఎందుకు మాట్లాడుతుందిసలు!

లవ్వనే భ్రమలో గుడ్డిగా ఎడ్వాన్సై పోయనా ఏంటి ఖర్మ? తొందరపడితే ఆశ తనను తాషామరసా వాయించిపరువు తియ్యదుకదా? నలుగురినీ కేకేసి ఓపెన్ హార్డ్ సర్జరీ నిర్వహించదుకదా? ఓ మనసా! బీకేర్‌ఫుల్. అదుపు తప్పకు! స్పీడు తగ్గించు!

అయినా......మనసు రేసుగుర్రంలా వురక లేస్తుంటుంది! దానికి హార్స్‌పవర్ చూసి! వయసుకు పొగరెక్కువ కదా! పొగరు మగాడి మనసు కెలుకు తూనే వుంటుంది! తుంటరి పన్లు చేయమని ప్రోత్స హిస్తుంది.

ఏది ఏమైనా........ఆశలో కలిసి కనీసం ఒక్కసారైనా ఇంగ్లీషు పిక్చర్ కెళ్లాలి! అనేకవిధాం తలపోస్తూ బ్రేక్‌ఫాస్ట్ ఫినిష్ చేసి స్కూటరెక్కి ఆఫీసుకు బయల్దేరాను!

ఇదిగో హజ్బెండూ! నాతో పెట్టుకోకు! నేను బహు చెడ్డదాన్ని......ఏదో చెప్పబోతూ ఆగింది శ్రీమతిజ

నేనసరే సీరియస్‌గ వుండటంలో నేనెప్పుడోడిసైడయ్యాను. నిన్నొదివేసి......సారీ! నీకు విడాకులిచ్చేసి.......భరణ నీముఖాన విసిరికొట్టి........నేను ఆశను పెళ్లాడటం ఖాయం........... ఆల్టిమేటు మిచ్చాను.

నన్నొదివేసి ఆసెకండ్ దాన్ని చేసుకుంటావా పిచ్చోడిలా వాక్కండి! దాని మొగుడు......అరటి తొక్క తొలిచి నట్టు మీతోలు వొలిచేయగలడు! సున్నంలోకి ఎముక లేకుండా కుళ్ల పొడుస్తాడు. ఆస్పత్రి పాలవక తప్పదు. ఇంట బైటమీ పరువు ఢమాల్! హుష్‌కాకీ! పరాయిస్త్రీని పొందాలనుకున్న ఏమనగాడూ బాగుపడిన సందర్భాలు చరిత్ర లేవు- సీతను ఎత్తుకు పోయిన రావణాసురుడే మయ్యాడు? మీకు అదేగతి!......... కళ్లెర్ర చేసింది.

'నీతులు చెప్పకు! శతకాలు వల్లించకు!నువ్వు లక్ష చెప్పు......... కోటిచెప్పు..........నీమెళ్లతాళి వేసి ఆశ మెడలో మూడు ముళ్లేంఖర్మ........అరవై ఆరు పీటముడులు వేసి దాన్ని శాశ్వతంగా నాదాన్ని చేసుకుంటాను..........చూస్తూండు రెచ్చిపోయాను.

'వాళ్లు కొవ్వెక్కి మాట్లాడుతున్నారు. వుచ్చనీచాలు మరిచి నోటికి ఏదొస్తే అది వాగేస్తున్నారు. అది మీవంటికి....మన ఇంటికి మంచిది కాదు. పని మనిషిని రెండో పెళ్లి చేసు కునే నీచమైన కల్చర్‌ను కున్నదని ఏనాడూ వూహించలేక పోయాను. పి.జి. చేసిన దాన్ని.........పిల్ల లెట్లాగ లేరు. నేనూ వుద్యోగం చేస్తు హాయిగ సుఖంగ దర్జాగ బతికేయంగలను. మంచివెంగుడు వుంటే నేం? వూడితేనేం-ఐడోన్ట్‌కేర్..........టట్‌ఫర్ టేట్‌లా మాట్లాడింది.

తెల్ల కార్లు మా ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరుగుతూనేవుంది. ఏవక్కరం వెనక్కు తగ్గలేదు. రెప్ప వాల్చలేదు.

భారంగ తెల్లారింది! బారెడు పొద్దెక్కినా ఆశ పనికి రాకపోవటంలో పొయ్యి వెలిగించని శ్రీమతిని చూచి చిర్రెత్తుకొచ్చింది.

వేన్నాళ్లమైనా మాగొంతుతో పోసేదుందా?-

సిటీలో హోటళ్లు చాలా వున్నయ్! అంత తొందరైతే స్కూటర్ మీద వెళ్లి మీరు తాగి నాకూ ఫ్లాస్క్‌లో పటండి......అంది.

నేన్నా సర్వేంట్‌నికాదు..........నువ్వూనాతోరా ఇద్దరం వెళ్లి టిఫిన్ చేసి ఎంచక్కా కాఫీ తాగొద్దాం కొంచెంమెత్త బడ్డాను.

'నేరాను.........' మొండికేసిందిజ

'అయితే నేను వెళ్లేది లేదు........'కసిగ అన్నాను.

ఆరోజు పని మనిషి వేళ మించి పోయినా రాకపోవడంతో పనికి డుమ్మా కొట్టి వుంటుందని భావించి అయిష్టంగానే ఇంటి పన్లు ఒక్కొక్కటిగా చేయనారంభించింది శ్రీమతి

ఆశ ఎందుకని రాలేదు చెప్మా ? ఏ మైవుంటుంది దానికి !- తనవ్యవహారం పహిల్వాన్ గాడు పసి కట్టి పని మాన్పించాడా?.....నాఆలోచన పరిపరి విధాలుగా వుంది.

పనికి నామం పెట్టినందుకు రోజుంతా ఆశను తిట్టిపోస్తునేవుంది నాభార్య. రెండవ రోజు కూడా ఆశ పనికి రాకపోవటంలో ఒకవేళ మాను కుందేమోనే అనువచం భార్యతో తవైతింది. ఇంకో మనిషిని వెతుక్కోక తప్పదనేసి తన్లో తాను తిట్టు కుంది.

నామాటుక్కు నాకూ...... ఆశ ఆప్సెంట్ ఆవటంలో నిరాశ చెందాను. పోనీ

ఒక సారి వెళ్లి ఎలావుందో ఏమో చూచి వద్దామనుకుంటే..... ఆశ ఇల్లు నాకు తెలీదాయె?

నాలుగో రోజున....

ఒక మహాకాయం వచ్చి ఇంటి ముందు నిలబడి తలుపు తట్టింది. శ్రీమతి వెళ్లి తలుపు తీసింది ఎదురగా కన్పించిన వ్యక్తిని చూచి నిర్ఘాంత పోయింది. కండలు తిరిగిన శరీరంతో ఆజాను బాహువు వంటి అతగాడిని చూచి ఎవరైందీ పోల్చుకోలేక నన్ను కేకేసింది కంగారు పడుతూ!

ఏం కొంపమునిగిందోని గబగబావచ్చాను.

'ఇతనెవరో మనం ఎప్పుడూ ఎక్కడాచూచినట్లు లేదు. వచ్చి తలుపు తట్టి వాకిలికి అడ్డంగా నిలబడివున్నాడు. మీ కేమైనా పరిచయం వున్నమనిషే మోని మిమ్మల్కికేకేసి పిలిచాను.... 'గడగడాపాఠం అప్పగించినట్టు భయంతో వణికిపోతూ అంది.

ఆ వచ్చిన వాడిని ఎగాదిగా చూశాను. అతను నాకూ కొత్త గానే అనిపించాడు. ఎరిగిన మనిషితా అనిపించలేదు.

ఎవరు కావాలని అడిగాను. ఇంట్లోకి రమ్మన టానికి ధైర్యం చాలక!

'అయ్యా!.......శర్మ గారు..... అదేనండీ..... రామశర్మ గారిల్లు ఇదేనాండీ..... గుర్తు చేసుకుంటూ అడిగేడు అతను.

'అవును రామశర్మ నే। నే ఇది మాస్వంత ఇల్లు....... అయితే ఏంటిట?' వాయిస్ పెంచాను.

'నాపేరు భీముడు..... అనేసి మాకేసి చూస్తు విచారవదనంతో నిలబడ్డాడు.

వీడి దుంప తెగిపోను. అచ్చుబోసిన అంబోతులా..... మమ్మూర్తులా పంచపాండవుల్లో ఒకడైన భీముడి లాగా అవుపించారు.నీకు భీముడైతే నాకేంటి..... దుర్యోధనుడైతే నాకేంటి అని మనసులో అను కుంటూ....'నువ్వెందుకొచ్చావో అది చెప్పు! చందా కోసం వచ్చావా?.... గుడికాని మసీదు గాని కట్టిస్తున్నావా? రెట్టిస్తూ అడిగాను.

'అది కాదు సార్!...... నా పెళ్లాం మీ ఇంట్లోనేగా పనిచేసేది?-

పెళ్లాం అంటాడు. పని చేసేదంటాడు..........వీడుగాని పనిమనిషి ఆశ మొగుడు

కాదు కదా?- వాడే అయ్యంటాడు. అది చెప్పి నట్టు మనిషి దిట్టంగ వస్తాదులా అవుపిస్తున్నాడు.

'నన్నంతా కుస్తీ భీముడు అనిపిలుస్తారు సార్...... నా పెళ్లాం పేరు ఆశ........' చెప్పి ఆగాడు.

తను వూహించింది కరెక్టే నన్నుమాట! వీడి దుంపతెగిపోను..... డైరెక్ట్‌గ ఇంటి కే వచ్చేశాడు..... నాతో తగువు పడటానికి..... నేనువాడి భార్య ఆశకు లై నేస్తున్నా ననే విషయం ఆది చెప్పగా విని..... నన్ను చావచితక కొట్టటానికి వచ్చి వుంటాడనేసి మనసులో భయం మొదలైంది.

'నీ పెళ్లాం నాలుగు రోజులుగా పనికిరావటంలేదు. వేరే మనిషి దొరక్క........నేను చేసం కోలేక నతమతమై పోతున్నాను. ఆదెందుకు రావటంలేదు? డబ్బులెక్కువైనయ్యా........' గదమాయించింది మా ఆవిడ భీముడుని చూచి కించిత్తై నా భయపడుతుందా.

'అదేం కాదమ్మ........ఆశ చచ్చిపోయింది. ఏనుగంతమనిషి పీనుగై కళ్ల నీళ్లు పెట్టు కుని భోరుమన్నాడు.

ఆమాట విన్న మేమిద్దరం మాన్పడ్డాం! ఇది నిజమా?కలా? గుండ్రాయిలావుండే ఆశ సడన్‌గా చనిపోవటమేమిటి! భీముడు మాటనమ్మశక్యంగా లేదన్పించింది. ఆబద్ధంగాని చెప్పటం లేదు కదా!- నోనో ! పెళ్లాంచచ్చి పోయింది ఏ అణాకానీ వెధవా అబద్ధంచెప్పుడు.

'ఉన్నట్టుండి సడన్‌గా ఎలాపోయింది' ఎదురు ప్రశ్నవేసింది శ్రీమతి.

'నా పెళ్లాం.......అదే ఆశ ఆరోగ్యవంతురాలే కదయ్యా?- నేను మా శ్రీమతితో శృతి కలిపాను.

'నిజమంటే! - అది చచ్చిపోయిందంటే నమ్మలేకపోతున్నాను. ఆరోజు రాత్రి అన్నం తిన్నాక అర్ధరాత్రి దాటే దాకా ఏవేవో సినీమా కబుర్లు చెప్పుకుంటానే వున్నాం. మాటల్లో నిద్ర పట్టింది. తెల్లవారి చూద్దును కదా.....మనిషి కట్టెలా బిగుసుకుపోయింది. మాట పలుకులేదు. దర్మాసుపత్రికి తీసుకెళ్తే........ నిద్రలోనే ప్రాణం పోయిందిని చెప్పారు డాక్టర్లు. వాళ్లమాట కూడా నమ్మశక్యంకాకాదు. వున్నట్టుండి......... నన్ను వంటరి వాడిని చేచి చచ్చిపోయింది' భోరుమన్నాడు!'

కలో.......... వైష్ణవ మాయో అన్పించింది! వీడే ఆశను అనుమానించి చంపేసి వుంటాడు రాస్కెల్! ఆశను నన్ను విడ దీశాడు వుండాకోర్! ఇప్పుడేమో చనిపోయిందంటూ వచ్చి కళ్ల నీళు పెట్టు కుంటువ్నాడు స్కేండ్రల్........ భీముడిని తిట్టాను మనసు లోనే! ఆశపోయిందిని తెల్సి నా కళ్లు పెనుదుఖంతో చెమర్చినయ్. నాస్వరం జీర వోయింది.

'అయ్యో పాపం.... ఆశ వున్నట్టుండి చచ్చి పోయిందా.... అనేసి శ్రీమతి భాదపడి పోతూ ఇంట్లోకి వెళ్లి తిరిగొచ్చి వెయ్యి రూపాయలు భీముడి దోసిట్లో పెట్టి ఇంద ఇదితీసుకో........ నీ పెళ్లాం క్రితం నెల పనిచేసి నందుకు మేమీయాల్సిన జీతం చెట్టంత మనిషి పోయి నందుకు మాకూ బాధ గానే వుంది'..... పైట చెంగులో కళ్లొత్తు కుంది శ్రీమతి.

ఆశ పోవటంలో నేను కన్న కలలన్నీ కల్ల వై పోయినయ్. నేను ఆశపట్ల పెంచుకున్న ప్రేమ ఆవిరైంది. నాఅంత దురదృష్టవంతుడు వేరొక దుండగుడు! నాలో ఆశలురేపి నాకు దక్కకుండానే శాశ్వ తంగ ధూరమై నందుకు నాఅంత రాత్మ మూగగారోదించింది.

భీమడు తల వొంచుకుని వెనుతిరిగి వెళ్లిపోయాడు వెక్కివెక్కి చిన్నపిల్లాడిలా ఏడుస్తూ.

దానికి దగ్గరయ్యే రాత నాముఖాన ఆదేవుడు రాసిపెట్టా లేడు కనుకనే కన్నుమూసింది. ఆశకారణంగా పెళ్లాంతో తొందరపాటు తో తగవు పెట్టుకున్నాను అలా చేసివుండాల్సింది కాదు నేను. నాఅంతటి దురదృష్టంవంతుడు ఈలో కంలో వేరొకరుండరన్పించి నామనసుకు నచ్చిచెప్పుకోకతప్పకదు.

ఏది ఏమైనా ఆశే నా ఆరాధ్య దేవత ఆమనిషి.....ఆమె అందచందాలను జన్మజన్మలకు మర్చిపోలేను!

--- సమాప్తం ---